నగలు కుదువ పెట్టి రుణం తీసుకుంటే..

గిల్టు నగలంటూ ఫైనాన్స్ సంస్థ మేనేజర్ల గోల్‌మాల్

ఖైరతాబాద్, మార్చి 28 : నగలు కుదువ పెట్టి రుణం తీసుకుంటే అవి గిల్టు నగలంటూ ఓ ఫైనాన్స్ సంస్థ మేనేజర్లు గోల్‌మాల్ చేశారు. పంజాగుట్ట పోలీసులు వివరాలు వెల్లడించారు. బంజారాహిల్స్ సాగర్ సొసైటీకి చెందిన నిఖిల్ కొటారి నగలు కుదువ పెట్టి రుణం పొందేందుకు గాను గతేడాది వెస్ట్‌మారేడ్‌పల్లిలోని ఓ ఫైనాన్స్ సంస్థ మేనేజర్ రవీందర్‌ను సంప్రదించాడు. సుమారు రూ.90 లక్షల వరకు రుణం తీసుకున్నాడు. ఇదిలా ఉండగా నిఖిల్ స్నేహితులైన అజయ్ కుమార్, సిద్ధార్థ్ జైన్, మోయిజ్ ఖాన్‌లు సైతం రుణం తీసుకుంటామని చెప్పడంతో వారందరినీ తీసుకొని రవీందర్‌ను కలిశాడు. దీంతో అమీర్‌పేట బ్రాంచ్‌లో రుణం దొరుకుందని, అక్కడి అధికారులను సంప్రదించాలని కోరాడు. దీంతో వారు ఆ బ్రాంచ్‌లో నగలను కుదువపెట్టి రుణం తీసుకున్నారు. ఇక్కడ నిఖిల్ కొటారి స్నేహితులు పెట్టినవన్నీ గిల్టు నగలని వెంటనే డబ్బులు చెల్లించి వాటిని తీసుకెళ్లాలని అమీర్‌పేట బ్రాంచ్ మేనేజర్ జ్యోతి శ్రీలత ఆరోపిస్తూ కేసులు పెడుతామని బెదిరించింది. మధ్యవర్తిగా ఉన్న నిఖిల్ తన స్నేహితులతో కలిసి తమను మోసం చేశారంటూ ఆరోపించింది. అంతటితో ఆగకుండా నిఖిల్‌ను బాధ్యుడిని చేస్తూ ఆయన సోదరుడికి సంబంధించిన ఖరీదైన కారును తీసుకెళ్లారు. దీంతో బాధితుడు ఫైనాన్స్ కంపెనీ మేనేజర్లపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బావను కత్తితో పొడిచిన బామ్మర్ది

వెంగళరావునగర్,మార్చి 28 : చెల్లెలును ప్రేమించి పెళ్లి చేసుకుని వేధింపులకు గురిస్తున్న బావను బామ్మర్ది కత్తితో పొడిచిన సంఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని రహ్మత్‌నగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శీనివాస్ కథనం ప్రకారం..

ఖమ్మంకు చెందిన కిరణ్ రాథోడ్ (30) ఐటీ ఉద్యోగి. రహ్మత్ నగర్ బంగారు మైసమ్మ ఆలయం సమీపంలో తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. ఐదేళ్ల క్రితం కిరణ్ విజయవాడకు చెందిన యువతి గీతికను ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు. ఈ దంపతు లకు ఏడాది వయసున్న కుమారుడు ఉన్నాడు. గత కొంతకాలంగా మీ బావ కిరణ్ వేధిస్తున్నాడని తమ్ముడి ఎదుట గీతిక కన్నీటి పర్యంతమైంది. దీంతో బావపై కక్షగట్టాడు. శుక్రవారం గీతిక పఠాన్ చెరులోని బంధువుల ఇంటికి వెళ్ళింది. ఆ సమయంలో ఇంట్లో ఉన్న బావ, బామ్మర్దులు కలిసి మద్యం తాగారు. తన చెల్లిని వేధిస్తే అంతు చూస్తానని ముఖేష్ ఆవేశంతో అన్నాడు. ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. దీంతో కిచెన్ లో ఉన్న కత్తితో బావ ఛాతిలో, కాళ్లపై విచక్షణారహితంగా పొడిచాడు. రక్తపుమడుగులో కుప్పకూలిపోయిన బాధితుడు కిరణ్ పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన చేరుకున్న పోలీసులు బాధితుడ్ని చికిత్స కోసం గాంధీ దవాఖానాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఉల్లంఘనలపై నెటిజన్ల చొరవ

- తోటిప్రయాణికులే ఫిర్యాదుదారులు
- పోలీసులకు తప్పనున్న కష్టాలు
- కమిషనరేట్‌లో పెరుగుతున్న కేసులు

సిటీబ్యూరో, మార్చి 28(నమస్తే తెలంగాణ): తాము ప్రయాణం చేసే సమయంలో పక్కనే ప్రయాణిస్తున్న వ్యక్తులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే గతంలో మనకెందుకులే అన్న రీతిలో ఉండేది. కానీ ఇప్పుడలా కాదు.. పోలీసులే ఫొటోలు తీయనవసరం లేదు. తోటి ప్రయాణికులే ఫొటోలు తీసి ఉల్లంఘనదారులపై తమదైన శైలిలో ఫిర్యాదు చేస్తున్నారు. హెల్మెట్ పెట్టుకోని వారు మొదలు రాంగ్‌రూట్, త్రిపుల్ రైడింగ్, వాహననెంబర్ సరిగా లేకపోవడం వంటి వాటిని తమ సెల్‌ఫోన్‌లో క్లిక్‌మనిపించి వాట్సప్, ఎక్స్ వేదికగా ట్రాఫిక్ విభాగానికి ఫిర్యాదు చేస్తున్నారు. వీటిని పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు బాధ్యులైన వారిపై ఈ చలాన్లు వేసి జరిమానాలు విధిస్తున్నారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసుల కంటే నెటిజన్లు చేసే ఫిర్యాదులే రోజురోజుకూ పెరుగుతున్నాయి.

హెల్మెట్ లేని వారిపై ఫిర్యాదులే ఎక్కువ..!

నెటిజన్లు చేస్తున్న ఫిర్యాదుల్లో ఎక్కువగా హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్న వారి ఫిర్యాదులే ఉంటున్నాయని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. హెల్మెట్ లేకపోవడం వల్ల కలిగే నష్టాలను పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్న వాహనదారులకు ఇప్పుడు తోటి ప్రయాణికులే షాక్ ఇస్తున్నారు. పోలీసులు తమ స్పెషల్ డ్రైవ్‌లలో జరిమానాలు వేసినా కొందరు పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటున్నారు. ఇలాంటివారిపై నెటిజన్లు ఫొటోలతో ఏరియావారీగా మెసేజ్ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రతీరోజూ ట్రాఫిక్ విభాగానికి అందుతున్న ఫిర్యాదుల్లో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్నవే ఎక్కువగా ఉన్నాయని అధికారులు చెప్పారు. ఇవే కాకుండా ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వాహనదారులను సైతం నెటిజన్లు వదలడం లేదు. వారివల్ల వచ్చే ఇబ్బందులు కోడ్‌చేస్తూ సోషల్‌మీడియాలో పోస్ట్‌చేస్తున్నారు. తమకు ట్యాగ్‌చేసిన పోస్టులలో వాహనదారులు నియమాలు ఉల్లంఘిస్తున్న తీరు ఫొటోలలో స్పష్టంగా కనిపిస్తున్నదని అధికారులు తెలిపారు. ఫిర్యాదులపై విచారణ చేసి నిబంధనలప్రకారం వారికి జరిమానాలు విధిస్తున్నారు.

పోలీసులకూ తప్పడం లేదు..!

తోటి ప్రయాణికులే కాదు.. పోలీసులను సైతం నెటిజన్లు వదలడం లేదు. సాధారణ ప్రజలు నిబంధనలు ఉల్లంఘిస్తే వారికి జరిమానాలు వేసే ట్రాఫిక్, సివిల్‌పోలీసులు మాత్రం ట్రాఫిక్ నిబంధనలు ఎలా ఉల్లంఘిస్తారంటూ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందరికీ ఒకటే రూల్ అంటూ హెల్మెట్ లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్న పోలీసులను గుర్తించి ఆధారాలతో సహా ఏ ఏరియాలో ఫొటో తీశామో చెబుతూ వారిపై చర్యలు తీసుకోవాలని వాట్సప్‌లో, ఎక్స్‌లో ఉన్నతాధికారులకు పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన పోలీసులపై వచ్చిన ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయని అధికారులు చెప్పారు. వీరి విషయంలో తాము ఖచ్చితంగా చర్యలు తీసుకుంటున్నామని వారు పేర్కొన్నారు.

స్పెషల్ డ్రైవ్‌లో వేల సంఖ్యలో కేసులు..!

పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో ఒక వారంలోనే వేల సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. ఈ నెల 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు పోలీసుల స్పెషల్ డ్రైవ్‌లో నమోదైన కేసులు చూస్తే ట్రాఫిక్ ఉల్లంఘనలు ఎంత విపరీతంగా జరుగుతున్నాయో తెలుస్తుంది. రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌లో కేవలం వారం రోజుల్లోనే 17,702 కేసులు నమోదు కాగా, నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్‌లో 2,471 కేసులు నమోదయ్యాయి. ఒక నెల రోజుల్లోనే సుమారుగా 35వేల కేసులు నమోదయ్యాయని ట్రాఫిక్ ఉన్నతాధికారులు చెప్పారు.

కమాండోలు నిబద్ధతతో సేవలందించాలి

సీఐఎస్ఎఫ్ ఏపీఎస్ స్పెషల్ డైరెక్టర్ ప్రవీర్ రన్‌జన్ ఐపీఎస్

కమాండోలకు ట్రోఫీని అందజేస్తున్న సీఐఎస్ఎఫ్ ఏపీఎస్ స్పెషల్ డైరెక్టర్ ప్రవీర్ రన్‌జన్ ఐపీఎస్

జవహర్‌నగర్, మార్చి 28: దేశ భద్రతలో సీఐఎస్ఎఫ్ కమాండోలు నిబద్ధతతో కూడిన సేవలదించాలని, కార్యదీక్షతతో సమాజాభివృద్ధిలో భాగస్వాములైతేనే ప్రత్యేక గుర్తింపు వస్తుందని సీఐఎస్ఎఫ్ ఏపీఎస్ స్పెషల్ డైరెక్టర్ ప్రవీర్ రన్‌జన్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. శుక్రవారం హకీంపేట్‌లోని నీసా సెషనల్ ఇండస్ట్రీయల్ అథారిటీ దీక్షంత్ పరేడ్ మైదానంలో శిక్షణ పొందిన 37వ బ్యాచ్ అసిస్టెంట్ కమాండోలు 69మంది పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాప్రవీర్ రన్‌జన్ ఐపీఎస్ హాజరై అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కమాండోలకు అవార్డులతో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈకార్యక్రమంలో నీసా డైరెక్టర్ ఎస్ ఆర్ శరవరణ్ ఐపీఎస్, అధికారులు, కమాండోల తల్లిదండ్రులు, నీసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రీల్స్ కోసం ఎయిర్ రైఫిల్ తో వీడియో..

బంజారాహిల్స్, మార్చి 28: సోషల్ మీడియాలో రీల్స్ కోసం ఓపెన్ టాప్ జీపులో వెళ్తూ ఎయిర్ రైఫిల్ ప్రదర్శించి వీడియో తీయడంతో ప్రధాన నిందితుడితో పాటు మరో వ్యక్తిని బంజారా హిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే .. బంజారాహిల్స్ రోడ్ నెంబర్1 లోని సర్వీ హోటల్ సమీపంలో రెండు రోజుల క్రితం ఓపెన్ టాప్ జీపులో ప్రయాణిస్తున్న ఓ యువకుడు ఎయిర్ రైఫిల్ తీసి బానెట్ మీద పెట్టిన వీడియోను తన ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేశాడు. ఈ వీడియో వైరల్ కావడంతో అప్రమత్తమైన పోలీసులు నిందితుడుపై కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా వీడియోలో ఉన్న వ్యక్తి సనత్ నగర్ ప్రాంతానికి చెందిన వీడియో గ్రాఫర్ ఆఫీజుద్దీన్ (21)గా గుర్తించారు. నిందితుడితో పాటు ఓపెన్ టాప్ జీప్ నడిపిన మహమ్మద్ హంజా అనే యువకుడిని కూడా శుక్రవారం బంజారా హిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు.

జుడియో ఫ్రాంచైస్ పేరుతో రూ. 47 లక్షలు బురిడీ

సిటీబ్యూరో, మార్చి 28 (నమస్తే తెలంగాణ): జుడియో ఫ్రాంచైస్ కోసం ఆన్‌లైన్‌లో ప్రయత్నించిన ఒక వైద్యుడికి సైబర్‌నేరగాళ్లు రూ. 47.73 లక్షలు బురిడీ కొట్టించారు. మన్నెగూడకు చెందిన బాధితుడు వృత్తిరీత్యా వైద్యుడు.గత సంవత్సరం డిసెంబర్‌లో జుడియో ఫ్రాంచైస్ తీసుకోవడానికి ఆన్‌లైన్‌లో ప్రయత్నించాడు. జుడియో పేరుతో ఉన్న ఒక వెబ్‌సైట్‌లోకి వెళ్లి వాటెండ్ ఫ్రాంచైస్‌లో ఉన్న గూగుల్ ఫామ్‌లో వివరాలన్ని నింపి పంపించాడు. రెండు మూడు రోజుల్లో మీరు ఫ్రాంచైస్ తీసుకోవడానికి ఇష్టం చూపుతున్నందుకు ధన్యవాదాలు. మా ప్రతినిధి మీతో మాట్లాడుతాడని మేసేజ్ వచ్చింది. అన్నట్లుగానే ప్రకాష్ అనే పేరుతో తాను ఫ్రాంచైస్ డెవెలప్‌మెంట్ మేనేజర్‌నని ఫోన్ చేశాడు. మీకు ఫ్రాంచైస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, మీరు మొదట రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించండి, తర్వాత లైసెన్స్ ఫీజు, సెక్యూరిటీ డిపాజిట్, ఎన్ఓసీ, అగ్రిమెంట్ ఫీజ్ అంటూ రూ. 47,73500 చెల్లించాడు. ఇంకా డబ్బు చెల్లించాలని అడుగుతుండడంతో తాను నేరుగా వచ్చి హెడ్ ఆఫీస్‌లో కలుస్తానని చెప్పాడు. ముంబాయిలో హెడ్ ఆఫీస్ ఉందంటూ తప్పుదు చిరునామాలు చెప్పి, సెల్‌ఫోన్‌ను స్విచాఫ్ చేశారు. ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసుకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నమ్మించి మోసం చేశారు

డెయిరీ ఫామ్ లో పెట్టుబడి పేరుతో దగా

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న బాధితులు

ఖైరతాబాద్, మార్చి 28: డెయిరీ ఫామ్ లో పెట్టుబడి పెడితే అధిక లాభాలోస్తాయని నమ్మించి మోసగించారని బాధితులు వాపోయారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో చంపాపేట్ కు చెందిన మధు, శ్రీనగర్ కాలనీకి చెందిన కె. వెంకటేశ్వర్ రావు, ఎస్ఆర్ నగర్‌కు చెందిన సాంబశివరావులు తమను జరిగిన అన్యాయాన్ని వివరించారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొని జీవించే తాము గత ఏడాది కొండపల్లి డెయిరీ ఫామ్ ప్రకటన చూసి ఆకర్షితులమయ్యామన్నారు. తమ ఫామ్ లో పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారన్నారు. దీంతో కోకాపేటలో నివాసం ఉండే ఫామ్ డైరెక్టర్లు వేముల సుబ్బారావు, వేముల కుమారి, వేముల వర్షిత్, ఫండ్ రైజర్ కె. రెడ్డప్పలను కలిశామన్నారు. మోయినాబాద్ మండలం అజీజ్‌నగర్ గ్రామం నాగిరెడ్డిగూడలో తమకు ఫామ్ ఉందని, అందులో 500 బర్రెలు ఉన్నాయని చెప్పారన్నారు. రూ.13లక్షలు పెట్టి 10 బర్రెలను సొంతం చేసుకోవచ్చని, వాటికి సంబంధించిన నిర్వహణ తామే చూసుకొని లాభాలు మాత్రం పెట్టుబడి పెట్టిన వారికి ఇస్తామని నమ్మబలికారన్నారు. తమను స్వయంగా ఫామ్ కు తీసుకెళ్లి 500 బర్రెలను సైతం చూపించారన్నారు. వారి మాటలను నమ్మి రూ.15 లక్షల నుంచి రూ.39 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టామన్నారు. ఒకటి, రెండు నెలలు కొంత షేర్ ఇచ్చినా రాను రాను ఇవ్వడం మానేశారన్నారు. దీంతో తాము నాగిరెడ్డిగూడలోని ఫామ్‌కు వెళ్లి చూస్తే ఒక్క పశువు కూడా లేదన్నారు. దీంతో తాము మోసపోయామని గ్రహించి మోయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటి వరకు బాధ్యులపై ఇంకా చర్యలు తీసుకోలేదని, ప్రభుత్వం స్పందించి ఇలాంటి ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నల్ల మల్లారెడ్డిపై హైడ్రా కేసు నమోదు

పోచారం, మార్చి28: పోచారం మున్సిపాలిటీ నారపల్లిలోని దివ్యానగర్ వ్యవస్థాపకుడు నల్ల మల్లారెడ్డిపై హైడ్రాలో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రజల విజ్ఞప్తుల మేరకు దివ్యానగర్‌లో రోడ్లకు అడ్డంగా ఉన్న నిర్మాణాలను హైడ్రా అధికారులు ఇటీవల కూల్చివేసి ప్రజల రాకపోకలకు వీలుగా చేశారు. అనంతరం మల్లారెడ్డి ఆ రోడ్ల పై తిరిగి నిర్మాణాలు, కట్టెలను అడ్డంగా పెట్టడంతో స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోచారం పోలీస్టేషన్‌లో మల్లారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

సొంతూరుకు వెళ్తుండగా..

కుత్బుల్లాపూర్ మార్చి28: మహిళను ప్రైవేట్ బస్సు ఢీ కొట్టిన సంఘటనలో మహిళా అక్కడికక్కడ మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... యాదాద్రి జిల్లా అంబల గ్రామానికి చెందిన సుజాతరెడ్డి (50) భర్త బద్దం దశరథ రెడ్డి లకు ఇద్దరు కూతుర్లు, కొడుకు ఉన్నాడు. గత కొన్ని ఎండ్ల కిందట నగరానికి వలస వచ్చి కొంపల్లిలోని మరాఠీ బస్తీలో నివాముంటున్నారు. ఇద్దరు కూతుర్లు, కొడుకు పెండ్లీలు కూడా చేసింది. తన సొంత ఊరు కొంపల్లి జాతీయ రహదారిపై బస్సు దిగింది. రోడ్డు దాటుతుండగా అతివేగంతో ప్రైవేటు బస్సు దూసుకొచ్చి ఢీ కొట్టింది. దీంతో మహిళ అక్కడిక క్కడే మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓల్డ్ మోడల్ ఏటీఎంలే సందీక లక్ష్యం

అక్కడ అందరు జేసీబీ మెకానిక్‌లే.. క్షణాలలో కట్టర్లతో ఏటీఎంలు కోసేస్తరు రెండు రాష్ట్రాల సరిహద్దులో దొంగల ముఠాలు

సిటీబ్యూరో, మార్చి 28 (నమస్తే తెలంగాణ): రెండు రాష్ట్రాల సరిహద్దులోని గ్రామస్తులు జేసీబీల మెకానిక్‌లుగా ఆరితేరారు. దేశంలోని వివిధ నగరాలలో మెకానిక్‌లుగా పనిచేస్తూ అక్కడి పరిసరాలను గమనిస్తుంటారు. ఇలా ఆయా గ్రామాలలోని వారంతా అన్నదమ్ములు, బంధువులే ఎక్కువగా ఉంటారు. కట్టర్లతో ఈజీగా ఏటీఎంలను ధ్వంసం చేయడంలో ఆరితేరారు. అయితే ఏటీఎం కేంద్రాలను దొంగలు టార్గెట్‌గా చేస్తుండడంతో చాల బ్యాంకులు ఆధునీక పరిజానంతో కూడిన ఏటీఎం యంత్రాలను ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. జేసీబీ మెకానిక్‌లుగా ఆరితేరిన రాజస్తాన్, హర్యాన రాష్ట్రాలకు చెందిన దొంగలు ఓల్డ్ మోడల్‌లో ఉండే ఏటీఎంలను లక్ష్యంగా చేసుకొని దేశ వ్యాప్తంగా కొల్లగొడుతున్నట్లు విచారణలో వెల్లడయ్యింది. రాచకొండ పోలీసులు ఇటీవల ఆదిభట్ల, మైలార్‌దేవ్‌పల్లి ఏటీఎం చోరీ ఘటనలను ఛేదించి రాజస్తాన్, హర్యానాలకు చెందిన ఐదుగురు ముఠాను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. మార్చి2న తెల్లవారుజామున్న ఆదిభట్లలో చోటుచేసుకున్న ఏటీఎం చోరీ ఘటనను ఛేదించేందుకు రాచకొండ పోలీసులు నిరంతరం హైదరాబాద్ టూ రాజస్తాన్, హర్యానలకు వెళ్లిన గ్యాంగ్‌లు, పాత నేరస్థుల చిట్టాను సేకరించి ఇదంతా రాజస్తాన్‌లోని 'సందీక' ముఠాగా గుర్తించి కేసును ఛేదించిన విషయం తెలిసిందే. దొంగతనాలు, దోపిడీలు, సైబర్‌నేరాలకు అడ్డాలుగా ఉన్న రాజస్తాన్, హర్యానలలోని కొన్ని ప్రాంతాలలోని వారే కరుడుగట్టిన నేరస్తులుగా దేశంలో తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. ఈ గ్యాంగ్‌ను పట్టుకోవడం కోసం రాజస్తాన్‌లో 10 రోజుల పాటు ఆదిభట్ల పోలీసులు దొంగల కోసం గాలించి స్థానిక పోలీసుల సహకారంతో దర్యాప్తును ముందుకు సాగించారు.

గ్రామాలకు గ్రామాలే...!

రాజస్తాన్‌లోని సందీక, హర్యానలోని బందోలి తదితర గ్రామాలు రెండు రాష్ట్రాల సరిహద్దులలో ఉంటాయి. ఆయా గ్రామాలలోవారి బంధుత్వం ఉంటుంది, దీంతో రెండు రాష్ట్రాలలోను వారి రాకపోకలు సాగుతుంటాయి. ఒక చోట దొంగతనం చేసి తమ స్వస్థలానికి చేరుకుంటారు. దొంగతనం జరిగిన ప్రాంతం నుంచి పోలీసులు దొంగలను గుర్తించి ఆ ప్రాంతానికి చేరుకున్నారంటే వెంటనే పక్కనే ఉన్న సరిహద్దు రాష్ట్రంలోకి తమ మకాంను మార్చేసి దర్యాప్తు కోసం వెళ్లిన పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిస్తుంటారు. ఇలా ఈ రెండు గ్రామాలలో ఉండే వారితో ఏటీఎంలను దొంగిలించే గ్యాంగ్‌లు చాల ఉన్నాయి. ఇందులో కొందరు జైల్లో ఉంటే మరికొందరు బయట ఉంటారు. ఆదిభట్లలో దొంగతనం చేసిన గ్యాంగ్‌లో ప్రధాన సూత్రదారి రాహుల్ ఖాన్ ఇక్కడకు వచ్చి 10 రోజుల పాటు రెక్కీ నిర్వహించి అనంతరం తన గ్యాంగ్‌ను విమానంలో హైదరాబాద్‌కు రప్పించుకున్నాడు. అలాగే మరికొందరు మరో టీమ్‌తో కలిసి మరో ప్రాంతానికి వెళ్తారు. ఇలా ఆయా గ్రామాలలో ఎవరు అందుబాటులో ఉంటే వారిని తీసుకొని ఆ గ్యాంగ్ లీడర్ వెళ్లిపోతాడని పోలీసుల విచారణలో తేలింది. గ్యాస్‌కట్టర్లను ఉపయోగించడంలో ఇక్కడున్న వారు ఆరితేరి ఉంటారని పోలీసులు గుర్తించారు.

కుంటుకుంటూ... మాస్క్‌తో..!

రాహుల్ ఖాన్ గ్యాంగ్ పోలీసులకు దొరకకుండా ముందస్తుగానే ప్లాన్ చేసుకుంటారు. పోలీసుల దర్యాప్తు ఎలా ఉంటుందనే విషయంపై అవగాహన ఉండడంతో వారికి దొరకకుండా ఎత్తులు వే స్తున్నారు. ఇందులో భాగంగానే ఆదిభట్ల చోరీ ఘటనకు పాల్పడే ముందు రాహుల్ ఖాన్ తన కారుకు స్టిక్కర్లు వేయడం, దొంగతనం చేసి చోట కుంటుకుంటూ నడువడం, మరో దగ్గర ముఖానికి మాస్క్‌వేసుకొని ఇలా ఫీట్లు చేసినట్లు విచారణలో వెల్లడయ్యింది. దొంగతనం చేయడానికి ముందు కారు ఒక రకంగా కన్పిస్తోంది, అలాగే దొంగల నడవడిక అలాగే ఉంటుంది. దొంగతనం చేసి బయటకు వచ్చిన తరువాత కారు రంగులను మార్చి తాము కూడా తమ నడకతీరు,స్టైల్‌ను మార్చేస్తుంటారు. సీసీ కెమెరాలు గుర్తించినా తమను గుర్తుపట్టకుండా ఉండేలా రాహుల్‌ఖాన్ గ్యాంగ్ జాగ్రత్తలు తీసుకుంటుందని పోలీసులు పేర్కొన్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) — Fintech Syndicate

ఖైరతాబాద్ (13015) శాఖ — టెలిగ్రాఫ్ ఆఫీస్ సమీపాన, రాజ్‌భవన్ రోడ్, ఖైరతాబాద్, హైదరాబాద్

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన 13(2) (క్రింద)

దిగువ తెలిపిన రుణగ్రహీత/లు, సహ- రుణగ్రహీత & హామీదారులు బ్యాంక్ నుండి పొందిన రుణ సదుపాయాల అసలు మొత్తం మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు సదరు రుణాలు నిరర్థక ఆస్తులు (NPA) గా వర్గీకరించబడినవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద వారికి చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు జారీచేయబడినవి, కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ బహిరంగ నోటీసు రూపంలో వారికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రుణగ్రహీతలు/హామీదారుల పేరు/NPA తేది	ఆస్తుల వివరాలు	బకాయి మొత్తం
M/s. హై ఇన్ కాన్సెప్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇం.నెం.8-2-293/82/ఎ/163, ప్లాట్ నెం.163, గ్రౌండ్ ఫ్లోర్, రోడ్ నెం.13A, జూబ్లీహిల్స్, ఐడిఎ ఫేజ్ 1, జీడిమెట్ల 90-హెచ్, షాపూర్, హైదరాబాద్-500055 **(రుణగ్రహీత).** **శ్రీమతి అపర్ణ వల్లూరి భర్త వి.శ్రీనివాస్**, ప్లాట్ నెం. 412, శారద అపార్ట్‌మెంట్స్ 2, ఆర్ఆర్ లేన్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 **(హామీదారు).** **శ్రీ అర్మింద్ కుమార్ రఘువంశి తండ్రి కరమ్ వీర్ సింగ్**, నివాసం: ప్లాట్ నెం.405, శారద అపార్ట్‌మెంట్స్ 2, ఆర్ఆర్ లేన్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 **(డైరెక్టర్).** **శ్రీ శ్రీనివాస్ వల్లూరి తండ్రి వి.కామేశ్వర్**, ప్లాట్ నెం. 412, శారద అపార్ట్‌మెంట్స్ 2, ఆర్ఆర్ లేన్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 **(డైరెక్టర్).** **శ్రీ మాజేటి వెంకట సత్య సాయి సూర్య నాగభూషణం తండ్రి ఎమ్.ఉపేంద్ర రావు**, బ్లాక్ నెం.9, ఫ్లాట్ నెం.705 రెయిన్ ట్రి పార్క్, మలేసియా టౌన్‌షిప్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500085 **(డైరెక్టర్).** **M/s. హితా డిజైన్ సైన్స్ (P) లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు అర్మింద్ కుమార్ రఘువంశి మరియు శ్రీ శ్రీనివాస్ వల్లూరి**, ఫ్లాట్ నెం.ఎమ్3, శారద అపార్ట్‌మెంట్స్ 2, ఆర్ఆర్ లేన్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 **(కార్పొరేట్ గ్యారంటీ). NPA తేది: 12-03-2025**	**1) ప్లాటెడ్ హోల్డర్ పేరు: M V S S S నాగభూషణం** భవానిపురం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, సబ్‌రిజిస్ట్రి విజయవాడ కృష్ణా జిల్లా వద్ద గల, ఎల్‌పి నెం.4/95లో ఆర్ఎస్ నెం.లు. 35/2A, 36/2B, 37/1B, 37/2, 37/5, 37/6, 38/2B, 38/3B2, 38/4B2, 39/1C1, & 39/3C2 లో డోర్ నెం.76-14-82A సమీపాన, 183.33 చ.గజాలు లేదా 153.28 చ.మీ. విస్తీర్ణం ప్లాట్ నెం.196 యావత్తు, సరిహద్దులు: తూర్పు: కోన జవహర్‌లాల్ ప్లాట్ నెం.197, దక్షిణం: సిస్ట్లా హరి నారాయణ్ శాస్త్రి ప్లాట్ నెం.194, పడమర: నండ్యాల దుర్గా ప్రసాద్ రావు ప్లాట్ నెం.195, ఉత్తరం: 33' వెడల్పు రోడ్. **2) ప్లాటెడ్ హోల్డర్ పేరు: శ్రీమతి అపర్ణ వల్లూరి** గుండ్లపోచంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతి, మేడ్చల్ మండలం, మేడ్చల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల, సర్వే నెం.లు 393/P, 394/P & 395లో 266.67 చ.గజాలు విస్తీర్ణం, ప్లాట్ నెం.78 యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.77, దక్షిణం: ప్లాట్ నెం.79, తూర్పు: ప్లాట్ నెం.85, దక్షిణం: 50' వెడల్పు రోడ్. **3) ప్లాటెడ్ హోల్డర్ పేరు: శ్రీ అర్మింద్ కుమార్ రఘువంశి** గుండ్లపోచంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతి